



మాట్లాడుతున్న డిప్యూటీ కలెక్టర్ రాజు

ప్రభుత్వ ధరకు మా భూములివ్వం

తేల్చిచెప్పిన లేమూరు, అగర్‌మియాగూడ రైతులు

కందుకూరు, జనవరి 21: (ఆంధ్రజ్యోతి): మీర్కాన్‌పేటలో ఏర్పాటు చేయనున్న ఫోర్త్‌సిటీ, ఫ్యూచర్ సిటీ రోడ్డుకు ప్రభుత్వ ధరకు తమ భూములు ఇచ్చేది లేదని లేమూరు, అగర్‌మియాగూడ గ్రామాల రైతులు తేల్చి చెప్పారు. మంగళవారం కలెక్టర్ నారాయణరెడ్డి ఆదేశానుసారం భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ రాజు రెండు గ్రామాల రైతులతో లేమూరు పంచాయతీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ముందుగా మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంతరెడ్డి, సీఐ సీతారామ్ ఆధ్వర్యంలో పోలీసు బలగాలను మోహరించారు. రెండు గ్రామాల్లో 190 మంది రైతులకు సంబంధించి 90 ఎకరాలు 330 పీట్ల రోడ్డుకు తీసుకోనున్నట్లు డిప్యూటీ కలెక్టర్ వివరిస్తుండగా రైతులు మూకుమ్మడిగా లేచి తమ భూములు ఇవ్వమని, ఫ్యూచర్ సిటీ, ఫోర్త్ సిటీ వరకు రోడ్లు ఇప్పటికే అనుకూలంగా ఉన్నాయని, కొత్తగా మరో రోడ్డు వేయడం ఏమిటని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో ఎకరం భూమి రూ.5 కోట్లు పలుకుతుంటే ప్రభుత్వం రూ.90 లక్షల పరిహారం ఇస్తామనడం విడ్డూరంగా ఉందని సమావేశాన్ని బాయ్‌కాట్ చేశారు. ఈ సమావేశాన్ని మరోసారి ఏర్పాటు చేయనున్నట్లు డిప్యూటీ కలెక్టర్ రాజు తెలిపారు.

రైతులు, కాంగ్రెస్ నేతల మధ్య వాగ్వాదం

బాయ్‌కాట్ చేసి బయటకు వచ్చిన రైతులతో కాంగ్రెస్ నాయకులు వాగ్వాదానికి దిగారు. గ్రామంలో పది మంది రైతులు నష్టపోతే 90 మంది రైతులతోపాటు గ్రామాభివృద్ధి జరుగుతుందని కాంగ్రెస్ నాయకులు రాణాప్రతాప్‌రెడ్డి, డిల్లీ శ్రీధర్ రైతులకు వివరించే సమయంలో వాగ్వాదం జరిగింది. దీంతో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం ఏర్పడింది.



యాచారం: నందివనపర్తిలో జరిగిన గ్రామ సభలో ఫిర్యాదులు తీసుకుంటున్న అధికారులు

తొలిరోజు ప్రశాంతం

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమలుకు నిర్వహిస్తున్న గ్రామ సభలు తొలిరోజు మంగళవారం ప్రశాంతంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు 21 మండలాలు, 16 మున్సిపాలిటీల్లో సభలు నిర్వహించారు. ఇందులో 192 గ్రామ సభలు, 127 వార్డు సభలు జరిగాయి. రేషన్‌కార్డులకు 11వేలు, ఇందిరమ్మ ఇళ్లకు 8103 దరఖాస్తులు వచ్చాయి. అన్ని చోట్ల సభలు ప్రశాంతంగా జరిగినా యాచారం మండలం మల్కీస్‌గూడ గ్రామ సభలో బీఆర్ఎస్, కాంగ్రెస్ కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది.

జిల్లాలో 192 గ్రామ, 127 వార్డు సభలు

రేషన్‌కార్డులకు 11 వేలు.. ఇందిరమ్మ ఇళ్లకు 8,103 దరఖాస్తులు

రంగారెడ్డి అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన గ్రామ, వార్డు సభల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు వెల్లువెత్తాయి. రేషన్ కార్డుల్లో మార్పులు చేర్పుల కోసం ప్రభుత్వం అవకాశం కల్పించడంతో మీసేవా కేంద్రాల వద్ద దరఖాస్తుదారులు బారులు తీరారు. గ్రామ సభలో దరఖాస్తులను స్వీకరించే సమయంలో కుటుంబ యజమాని పేరు, ఆధార్, మొబైల్ నంబర్, అడ్రస్ తీసుకున్నారు. రేషన్ కార్డులకు సంబంధించి ప్రతీది రిజిస్టర్‌లో నమోదు చేసుకున్నారు.

హాజరైన ఎమ్మెల్యేలు, అధికారులు

శంషాబాద్ మండలం కాచారంలో జరిగిన ప్రజా పాలనకు కలెక్టర్ నారాయణరెడ్డి హాజరయ్యారు. చేవెళ్లలో నిర్వహించిన ప్రజా పాలనలో ఎమ్మెల్యే కాలె యాదయ్యతోపాటు జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్ పాల్గొన్నారు. ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ వార్డు సభలో ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆర్డీవో అనంతరెడ్డి పాల్గొన్నారు. తలకొండపల్లి మండల కేంద్రంలో

మిగతా 8వ పేజీలో...

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

» కలెక్టర్ నారాయణరెడ్డి

శంషాబాద్ రూరల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని కలెక్టర్ నారాయణరెడ్డి అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమంలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కాచారంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డు తదితర సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరికీ పథకాలు అందిస్తామని చెప్పారు. అనలైన పేదలకు సంక్షేమ పథకాలు అందించాలనేదే ప్రభుత్వ ఉద్దేశమన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని చెప్పారు. ఈ నెల 26 నుంచే రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా అందించాలని గ్రామ, వార్డు సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఆర్డీవో వెంకటరెడ్డి, తహసీల్దార్ రవీందర్ దత్, ఎంపీవో మున్ని, తదితరులు పాల్గొన్నారు.



కాచారంలో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి



కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శంకర్, ప్రొఫెసర్ హరగోపాల్

మొగిలిగిద్ద అభివృద్ధిపై సమీక్ష

షాద్‌నగర్ అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): పరూఖ్‌నగర్ మండలంలోని మొగిలిగిద్ద గ్రామాభివృద్ధిపై కలెక్టర్ నారాయణరెడ్డితో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్, ప్రొఫెసర్ జి.హరగోపాల్ సమీక్ష నిర్వహించారు. మొగిలిగిద్ద పాఠశాల 150వ వార్షికోత్సవాన్ని పురష్కరించుకొని ఈనెల 31న ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి గ్రామానికి వస్తున్నారు. సీఎం పర్యటన, గ్రామాభివృద్ధిపై మంగళవారం ఎమ్మెల్యే, ప్రొఫెసర్ గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు కలెక్టర్‌ను కలిసి చర్చించారు. చారిత్రక గ్రామమైన మొగిలిగిద్దలో పూర్తి సౌకర్యాలు ఉండేలా సీసీ రోడ్లు, భవనాలు, డ్రైనేజీలతోపాటు విద్యార్థులకు తగిన వసతులు కల్పించాలని నిర్ణయించినట్టు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు శ్యాంసుందర్, కోట్ల శ్రీశైలం, ర్యాకల మల్లేష్, సత్యనారాయణరెడ్డి, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న నర్సింహారెడ్డి

అంబేడ్కర్‌ను అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌దే..

» బీజేపీ జిల్లా అధ్యక్షుడు నర్సింహారెడ్డి

మహేశ్వరం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్‌ను అడుగడుగునా అవమానిస్తూ వచ్చిన కాంగ్రెస్ రాజకీయ స్వార్థం కోసం బీజేపీని విమర్శించడం ఎంత వరకు సమంజసమని బీజేపీ జిల్లా అధ్యక్షుడు బొక్క నర్సింహారెడ్డి ప్రశ్నించారు. మంగళవారం మండల పరిధిలోని నాగారంలో మాజీ సర్పంచ్ కుండె వెంకటేష్ వ్యవసాయ క్షేత్రంలో బీజేపీ మండలాధ్యక్షుడు యాదీష్ అధ్యక్షతన సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమానికి హాజరై మాట్లాడారు. బీజేపీ అంబేడ్కర్‌కు వ్యతిరేకమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ నేతలు గత చరిత్రను తెలుసుకొని మాట్లాడాలన్నారు. వాజ్‌పేయి ప్రధాని అయ్యేంత వరకు పార్లమెంట్‌లో అంబేడ్కర్ చిత్రపటం కూడా పెట్టని కాంగ్రెస్ బీజేపీని విమర్శించడం సిగ్గుచేటన్నారు. అంబేడ్కర్ రచించిన రాజ్యాంగాన్ని 98 సార్లు సవరించి అవమానించిన చరిత్ర కాంగ్రెస్‌దన్నారు. వాజ్‌పేయి హయాంలో 14 సార్లు, మోదీ హయాంలో ఎనిమిది సార్లు మాత్రమే రాజ్యాంగ సవరణ చేసినట్లు గుర్తుచేశారు. సమావేశంలో చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే రత్నం, అంజన్‌కుమార్‌గౌడ్, ప్రేమ్‌రాజ్, దేవ్యానాయక్, కుండె వెంకటేష్, ఆయిళ్ల యాదయ్యగౌడ్, మాధవాచారి, పార్టీ మండలాల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం
సామాజిక కార్యక్రమాల్లో ఉత్సాహంగా పాల్గొనాలి
షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్
7

పోషకాహారంపై అవగాహన కల్పించాలి

డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

కేశంపేట, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ఆశా కార్యకర్తలు గ్రామాల్లో గర్భిణులను గుర్తించి పోషకాహారం గురించి వివరించాలని డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి సూచించారు. మంగళవారం కేశంపేట ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. ఓపీ సేవలను పరిశీలించారు. బాలింతలతో మాట్లాడి అందుతున్న సేవలపై ఆరాతీశారు. కేశంపేట పీహెచ్‌సీలో ప్రసవాల సంఖ్య పెంచాలని డాక్టర్ నిఖితను ఆదేశించారు. హైరిస్క్ ఉన్న గర్భవతులను షాద్‌నగర్, హైదరాబాద్ ప్రభుత్వ ఆస్పత్రులకు తరలించాలన్నారు. కేశంపేట పీహెచ్‌సీలో నార్మల్ డెలివరీలు చేయాలని సూచించారు. బీపీ, షుగర్‌తో బాధపడుతున్న వారికి మందులు అందించాలన్నారు. ఆరోగ్య మహిళా కార్యక్రమంలో 65 మందికి పరీక్షలు నిర్వహించి 15 మంది రక్త నమూనాలను టీహబ్‌కు పంపామని తెలిపారు. కార్యక్రమంలో ఎంఎల్‌ఎపీ వైద్యాధికారులు సంధ్య, రతన్‌లాల్, హెల్త్ ఎడ్యుకేటర్ శ్రీనివాసులు, ఎంపీహెచ్‌వోలు ఉపేందర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, హెల్త్ సూపర్‌వైజర్ మెర్సిలిన్, సిబ్బంది హనుమంతు, రవి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్‌వో విజయలక్ష్మి

ఆరు గ్యారెంటీలను అమలు చేయాలి

» సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి జంగయ్య

మొయినాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని సీపీఐ జిల్లా ప్రధాన కార్యదర్శి పాల్మాకుల జంగయ్య డిమాండ్ చేశారు. మంగళవారం మొయినాబాద్ మండల కేంద్రంలో సీపీఐ మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఈనెల 28వ తేదీన చేవెళ్ల పట్టణ కేంద్రంలో నిర్వహించనున్న నియోజకవర్గ స్థాయి జనరల్ బాడీ సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశానికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి శాసనసభ పక్ష నాయకుడు కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు రానున్నారని తెలిపారు. నాయకులు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు రామస్వామి, జిల్లా మహిళా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మంజుల, సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాస్, నాయకులు మోహన్‌రెడ్డి, సత్యనారాయణగౌడ్, మల్లేష్, బాల్‌రాజ్‌గౌడ్, రాములు, వెంకటేశ్, సురేందర్, శ్యాంసుందర్ తదితరులు ఉన్నారు.



మాట్లాడుతున్న జంగయ్య

కుర్మిద్దలో తాగునీటి కటకట

నల్లాలకు కొందరు మోటార్లు బిగింపు
ఏడాదిగా నీటి సరఫరా లేక అరిగోస
నీటి పంపిణీని బంద్ చేస్తున్న అధికారులు



కుర్మిద్దలో నిరంతరాయంగా నడుస్తున్న బోరు

యాచారం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండలంలోని కుర్మిద్ద గ్రామంలో 1, 2 వార్డుల్లో నెల రోజులుగా మిషన్ భగీరథ నీటి సరఫరా లేక జనం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆయా వార్డుల్లో కొందరు నల్లాలకు మోటార్లు బిగిస్తుండటంతో ఇతర ఇళ్లకు సరిపడా నీటి సరఫరా అవ్వడం లేదు. ఈ తతంగం ఏడాది కాలంగా సాగుతోందని స్థానికులు చెబుతున్నారు. దాంతో బోరుబావులను ఆశ్రయిస్తున్నామని వాపోతున్నారు. నల్లాలకు మోటార్లు పెట్టరాదని కోరితే.. గొడవకు దిగుతున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నల్లాలకు మోటార్లు బిగించిన వారిపై పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోలేకపోవడంతో తాగునీటి కోసం నానాతంటాలు పడుతున్నామని ఆయా వార్డుల మహిళలు చెబుతున్నారు. ఓహెచ్‌ఎస్ఆర్ ట్యాంకు నుంచి నల్లాలకు సరిపడా నీరందక ఇబ్బందులు తలెత్తున్నట్లు వాపోతున్నారు. తాగునీటి ఇబ్బందులపై వార్డుమెంబర్లకు, అధికారులకు చెప్పినా ఫలితం లేదని ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు నీటి సరఫరా సరిగా చేపట్టకపోతే ఆందోళనకు దిగుతామని తేల్చి చెప్పారు.

ఏడాదిగా నల్లా నీళ్లు రావడం లేదు



మా ఇంటికి ఏడాది నుంచి నల్లా నీళ్లు రావడం లేదు. ఏడాదికోసారి పన్నులు మాత్రం క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నారు. తాగేందుకు నీటి సరఫరా చేయడంలో పంచాయతీ అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారు. నల్లాలకు మోటార్లు పెడితే ఎవ్వరూ వాటిని తొలగించడం లేదు. నీటి సమస్యను పరిష్కరించాలి.

- ఇంద్రమ్మ, కుర్మిద్ద, గృహిణి

రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తాం

కుర్మిద్దలో నెల రోజులుగా మిషన్‌భగీరథ నీటి కోసం జనం ఇబ్బందులు పడుతున్నట్లు మాకు తెలియదు. రెండు రోజుల్లో గ్రామంలో పర్యటించి ప్రతి ఇంటికీ మిషన్‌భగీరథ నీరు వచ్చేటట్లు ఏర్పాట్లు చేస్తాం. నల్లాలకు మోటార్లు పెడితే చర్యలు తీసుకుంటాం.

- సుభాష్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ, యాచారం

షాద్‌నగర్ డిపోకు..

ఉమ్మడి పాలమూరు జిల్లా బస్సులు

» నేడు ప్రారంభించనున్న ఎమ్మెల్యే శంకర్

షాద్‌నగర్ అర్బన్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ డిపోకు బుధవారం నుంచి ఉమ్మడి పాలమూరు జిల్లా బస్సులు వస్తాయని షాద్‌నగర్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బాబర్‌ఖాన్ తెలిపారు. మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని డిపోల బస్సులన్నీ షాద్‌నగర్ పట్టణంలోకి రాకుండా బైపాస్ రోడ్డుపై వెళ్లడంతో ప్రయాణికులు ఇబ్బందిపడ్డారని తెలిపారు. ఈ విషయమై ఎమ్మెల్యే శంకర్ మహబూబ్‌నగర్ ఆర్టీసీ ఆర్ఎంతో మాట్లాడి ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని బస్సులు హైదరాబాద్‌కు వెళ్లి, వచ్చేటప్పుడు షాద్‌నగర్ బస్టాండ్‌కు వచ్చేలా ఒప్పించారని తెలిపారు. ఇకముందు మహబూబ్‌నగర్, నారాయణపేట, గద్వాల, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, వనపర్తి డిపోల బస్సులు షాద్‌నగర్ డిపోలోకి వచ్చి వెళ్తాయని, ఆ బస్సులను బుధవారం ఎమ్మెల్యే శంకర్ ప్రారంభిస్తారని తెలిపారు. నాయకులు రఘునాయక్, మహబూబ్, సయ్యద్ ఖదీర్, రమేష్, నరేష్, శ్రీహరిగౌడ్, సత్తయ్య పాల్గొన్నారు.

SANKRANTI BLOCKBUSTER

విజయవంతమైన 2వ వారం




సుదర్శన్ 35ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

భ్రమరాంబ 70ఎంఎం - కూకట్‌పల్లి
కోణార్క్ 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

BLOCKBUSTER HUNTING

విజయవంతమైన 2వ వారం



దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

విశ్వనాథ్ 70ఎంఎం - కూకట్‌పల్లి
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

BLOCKBUSTER PONGALUU

విజయవంతమైన 2వ వారం



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC CINEMAS **యాదగిరి 70ఎంఎం - సంతోష్‌నగర్**
Dolby atmos 4k laser projection with Luxary Seats

మల్లిఖార్జున 70ఎంఎం - కూకట్‌పల్లి
అర్జున్ 70ఎంఎం - కూకట్‌పల్లి
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్ మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్ మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
టి.ఎన్.ఆర్ - కొంపల్లి
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
షా షహెన్‌షా - చింతల్
లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

తాండూరు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ డిమాండ్ చేశారు. తాండూరులో మంగళవారం కాంట్రాక్ట్ ఔట్‌సోర్సింగ్ మున్సిపల్ వర్కర్ అండ్ ఎంప్లాయీస్ యూనియన్ సమావేశం ఏర్పాటు చేసి సీఐటీయూ అనుబంధంగా కొనసాగుతామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు కె.రాములు, మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ఎస్2 - వరంగల్
శ్రీదేవి - హన్మకొండ
శ్రీనివాస - కరీంనగర్
గీతా - నిజామాబాద్
వేణుమాల్- నిజామాబాద్
GHR కాంప్లెక్స్- కోదాడ
సినిమాస్ - ఆర్మూర్
తిరుమల - మహబూబ్‌నగర్
CN గెలాక్సీ- ఖమ్మం
శ్రీనివాస - నర్సాపూర్
భవాని 70 - కొత్తకోట
థార్ 70 - పాల్వంచ
ఎస్.ఆర్ సినిమాస్- మంథని
శ్రీరామ -సుల్తానాబాద్
మరియు మీ అభిమాన థియేటర్లలో

SRI VIJAYA FILMS

ఈనెల 24న బ్రహ్మాండమైన విడుదల



సప్తగిరి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట్ | ఎ.ఎం.బి.- గచ్చిబౌలి | ఏషియన్ సత్యం - అమీర్‌పేట్

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట
ఫోరం మాల్ - కూకట్‌పల్లి
ఆర్.కె. - బంజారాహిల్స్
ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్
గలేరియా - పంజాగుట్ట
ఐకాన్ - హైటెక్‌సిటీ
పివిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్
పివిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్
ప్రిస్టన్‌మాల్ - గచ్చిబౌలి
అట్రియమ్ - గచ్చిబౌలి
ప్రిస్మ్‌మాల్ - గచ్చిబౌలి
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్
ఎం.పి మాల్ - కాచిగూడ
జిఎస్ఎమ్ - మదీనగూడ
నెక్లెస్ సత్య - కవాడిగూడ
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్
సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి
మంత్రామాల్- అత్తాపూర్
సుధా - శాలిబండ
డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్
మిరాజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
మిరాజ్ సినిమాస్ - బాలానగర్
మిరాజ్ సినిమాస్ - చందానగర్
సినీటౌన్ - మియాపూర్
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
సినీమార్ట్ - ఆర్.సి.పురం
సినీ ప్లానెట్ - కొంపల్లి
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్
ఏషియన్ రాధిక - కాప్రా
ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్
ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి
జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
మూవీటైమ్ - అమీర్‌పేట
ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
స్కైమాల్ - సనత్‌నగర్
టివోలి - సికింద్రాబాద్
విజయలక్ష్మి - ఎల్.బి.నగర్
శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
మూవీమ్యాక్స్ - మౌలాలి
జె.పి.సినిమాస్ - చందానగర్
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల

ఆ పాఠశాలలో నలుగురే విద్యార్థులు!



కాశింపూర్‌తండాలో విద్యార్థులకు డిజిటల్ పాఠాలు బోధిస్తున్న ఉపాధ్యాయుడు

బషీరాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): మండలంలోని కాశింపూర్ తండా ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి అయిదో తరగతి వరకు కేవలం నాలుగురే విద్యార్థులు రెగ్యులర్‌గా పాఠశాలకు వస్తున్నారు. ఇక్కడ ఏడుగురు విద్యార్థులు ఉన్నప్పటికీ ఒకటో తరగతిలో ఇద్దరు, రెండోతరగతిలో ఒకరూ, మూడోతరగతిలో ఇద్దరు, నాలుగోతరగతిలో నిల్, ఐదోతరగతిలో ఇద్దరు చదువుకుంటున్నారు. వీరిలో ముగ్గురు రెగ్యులర్‌గా పాఠశాలకు రావడంలేదని ఉపాధ్యాయుడు చెప్పుకొచ్చారు. ఇళ్ల వద్దకు వెళ్లి తల్లిదండ్రులకు ఎంత చెప్పినా పాఠశాలకు పంపించడం లేదని ఉపాధ్యాయుడు వాపోయాడు. చేసేదేమి లేక ఉపాధ్యాయుడు కార్తిక్ పాఠశాలలోఆ నాలుగురికి ట్యాబ్‌లో డిజిటల్ పాఠాలు వినిపిస్తూ కనిపించగా 'ఆంధ్రజ్యోతి' మంగళవారం ఈ దృశ్యం క్లిక్ మనిపించింది.

మేడ్చల్ కలెక్టరేట్ వద్ద ఆశావర్కర్ల ధర్నా



కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న ఆశా వర్కర్లు

మేడ్చల్ ప్రతినిధి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ఈ ధర్నాలో పాల్గొన్న సీఐటీయూ జిల్లా నాయకుడు ఉన్నికృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచి హామీలను వెంటనే అమలు చేయాలన్నారు. మంత్రి సీతక్క ఆశా వర్కర్ల హామీలను నెరవేర్చడంలో విఫలమైందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి ఎం.రేవతి, వాసంతి, కోమలత, రాజ్యలక్ష్మి, హేమలత, శోభ, రాధ, రేణుక, పల్లవి, మంజుల, విజయ, పుష్ప, పద్మ, ఎన్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

సీపీఎస్‌ను రద్దు చేయాలి

మొయినాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం జిల్లా గౌరవాధ్యక్షుడు ఘణపురం సురధీర్ తెలిపారు. మంగళవారం మొయినాబాద్ మండలంలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయులకు నూతన సంవత్సరం క్యాలెండర్, డైరీలను అందించారు. ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం సీపీఎస్‌ను రద్దుచేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఎస్జీటీలకు ఓటు హక్కు కల్పించాలని స్పష్టం చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షుడు తుకారామ్, ప్రధాన కార్యదర్శి వినోద్‌యాదవ్, మండల గౌరవాధ్యక్షుడు మహిపాల్‌రెడ్డి, నాయకులు ఉన్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

చౌదరిగూడ, జనవరి 21(ఆంధ్రజ్యోతి): క్రీడలతో మానసికోల్లాసం, శారీరక ధారుఢ్యం పెరుగుతుందని ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ రెడ్డి అన్నారు. మంగళవారం కొందుర్గు మండల పరిధిలోని ఆగిర్యాలలో ఏపీఎల్ ప్రీమియర్ లీగ్ సీజన్-2 క్రికెట్ పోటీలను ప్రారంభించారు. కొందుర్గు మాజీ వైస్ ఎంపీపీ రాజేష్ పటేల్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీధర్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రామకృష్ణ, గోపాల్, బీమయ్య, శేఖర్, బల్వంత్‌రెడ్డి, రాంచంద్రయ్యలతోపాటు, ఆర్గనైజర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి తోడ్పాటు

తలకొండపల్లి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం అన్నివిధాలా తోడ్పాటునందిస్తుందని టాస్క్ సీవోవో, ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి అన్నారు. ఆధ్యాత్మిక చింతనతో ముందుకు సాగేవారు ఒత్తిళ్లను అధిగమించి ఆనందమయ జీవితాన్ని పొందుతారని అన్నారు. తలకొండపల్లి మండలం వెల్జాల నాయకులు మంగళవారం రాఘవేందర్‌రెడ్డిని హైదరాబాద్‌లోని టాస్క్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఫిబ్రవరి 7నుంచి 9వరకు గ్రామంలోని శ్రీ వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు రావాలని ఆహ్వాన పత్రిక అందజేశారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాలకు సంబంధించి రూపొందించిన పోస్టర్లను ఆయన ఆవిష్కరించారు. వెల్జాల వేదాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయాన్ని పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వ పరంగా తన వంతు కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త శ్రీనివాసమూర్తి, మార్కెట్ డైరెక్టర్ చర్ల వెంకట్‌రెడ్డి, నాయకులు అజీజ్, ఆరిఫ్, అశోక్‌బాబు, నర్సింహులు తదితరులు ఉన్నారు.

నృత్య ప్రదర్శనలో చిన్నారి ధన్విశ్రీ ప్రతిభ



తాండూరు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): పట్టణంలో నివసిస్తున్న సరిత గోపాల్ దంపతుల కూతురైన ధన్విశ్రీ శ్రీశైల దేవస్థానంలో నిర్వహింపబడిన సాంస్కృతిక కార్యక్రమంలో అత్యుత్తమైన ప్రదర్శన కనబరిచింది. ధన్విశ్రీ పట్టణంలోని శ్రీ నేతాజీ పాఠశాలలో 1వ తరగతి చదువుతోంది. ఒకటవ తరగతిలోనే ఇంతటి ప్రతిభను కనబర్చడంతో పాటు తాండూరు పట్టణ వాసులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో మరింత ఉన్నత శిఖరాలకు ఆమె చేరుకోవాలని ఆకాంక్షిస్తున్నారు. ఈ కార్యక్రమంలో డ్యాన్స్ టీచర్ మంజుల, సన్నిహితులు సంధ్య శివకుమార్ దంపతులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్య పరిరక్షణకు ప్రభుత్వం పెద్దపీట

ఆమనగల్లు, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ప్రజారోగ్య పరిరక్షణకు రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. ఆమనగల్లు లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం పోల్కంపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ కమిషన్ సభ్యుడు కేవీఎన్ రెడ్డి, లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్లు చెన్నకిషన్‌రెడ్డి, నరేందర్ రెడ్డి, వైస్ గవర్నర్ డాక్టర్ మహేంద్ర కుమార్ రెడ్డి, ఎనుగొండ రాంరెడ్డి, లయన్స్ కంటి ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ దామోదర్ రెడ్డి లతో కలిసి వంశీకృష్ణ శిబిరాన్ని ప్రారంభించారు. వైద్యులు 690 మందికి వివిధ రకాల వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. లయన్స్‌క్లబ్ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, హైదరాబాద్ స్టార్స్ అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, రీజియన్ చైర్మన్ శ్రీను, జోన్ చైర్మన్ జనార్దన్ రెడ్డి, జిల్లా చైర్మన్‌లు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

26 నుంచి సంక్షేమ పథకాలు అమలు



గ్రామసభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ సుధీర్

వికారాబాద్/ధారూరు/జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అర్హులైన ప్రతీ ఒక్కరికి 26వ తేదీ నుంచి సంక్షేమ పథకాలు అందుతాయని ఇది నిరంతర ప్రక్రియ అని అదనపు కలెక్టర్ సుధీర్ అన్నారు. మంగళవారం వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నెపల్లి 32వ వార్డు, ధారూరు మండల పరిధిలోని దోర్నాల్ గ్రామం, మోమిన్‌పేట్ మండల పరిధిలోని మేకవనంపల్లి గ్రామంలో నిర్వహించిన సభల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన అర్హుల ఎంపిక జాబితాలను ఈ సభల్లో ప్రదర్శించామన్నారు. అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకు రావాలని సూచించారు. అర్హత కలిగి జాబితాలో పేర్లు లేని వారి నుంచి గ్రామ సభలలో అర్జీలు స్వీకరిస్తున్నామని ఆయన చెప్పారు. వికారాబాద్ మున్సిపాలిటీలో నిర్వహించిన కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల్‌రమేశ్, కమిషనర్ జాకీర్ అహ్మద్, దోర్నల్ కార్యక్రమంలో ఎంపీడీవో నర్సింహులు, మేకవనంపల్లిలో నిర్వహించిన సభలో మర్పల్లి ఏఎంసీ చైర్మన్ మహేందర్‌రెడ్డి, మండల ప్రత్యేకాధికారి సదానందం, తహసీల్దార్ మనోహరచక్రవర్తి, ఎంపీడీవో విజయలక్ష్మి, ఏఈ ప్రణీత్, వ్యవసాయ అధికారి జయశంకర్, వైద్యురాలు గీత, డిప్యూటీ తహసీల్దార్ సురేశ్‌కుమార్‌తో పాటు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ భూ రిజిస్ట్రేషన్‌పై విచారణ



మోమిన్‌పేట్ తహసీల్దార్ కార్యాలయంలో విచారణ చేస్తున్న ట్రైనీ కలెక్టర్

వికారాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): అతమ భూమిని కొందరు అక్రమంగా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని మోమిన్‌పేట్ మండలం ఇజ్రాచిట్టెంపల్లికి చెందిన ఓ రైతు కుమారుడు సోమవారం నిర్వహించిన ప్రజావాణిలో కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. మండల కేంద్రంలో గల సర్వే నెం.661లో ఎకరా 10 గుంటల భూమిని జనవరి 16న ఇతరులు తమకు తెలియకుండా రిజిస్ట్రేషన్ చేసుకున్నారని సీత్యానాయక్ కుమారుడు ధన్నునాయక్ విలపించడంతో కలెక్టర్ ప్రతీక్‌జైన్ విచారణకు ఆదేశించారు. ఈ మేరకు మంగళవారం ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి మోమిన్‌పేట్ మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించి విచారణ చేపట్టారు. అధికారులతో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పూర్తిస్థాయి విచారణతో రైతుకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మనోహరచక్రవర్తి, ఆర్ఐ గోవర్ధన్ పాల్గొన్నారు.



ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి

విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠాలు బోధించాలి

విద్యార్థులకు అర్థమయ్యేలా ఉపాధ్యాయులు పాఠాలు బోధించాలని ట్రైనీ కలెక్టర్ ఉమాహారతి సూచించారు. మోమిన్‌పేట్ బాలుర ఉన్నత పాఠశాలలో మంగళవారం నిర్వహించిన కాంప్లెక్స్ సమావేశంలో ఆమె పాల్గొని ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు చేశారు. శిక్షణ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు అందిస్తున్న ప్రోత్సాహాన్ని ఆమె అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో మల్లేశం, ఉపాధ్యాయులు సమ్మయ్య, గౌరీ శంకర్, శిక్షకులు రమేశ్, శిక్షణ ఫౌండేషన్ ప్రతినిధి రాజు, సీఆర్‌పీ శ్రీనివాస్, బుచ్చయ్య, ఆపరేటర్ పద్మరావు తదితరులు పాల్గొన్నారు.

భార్యను హత్య చేసిన భర్తకు జీవితఖైదు

శంకర్‌పల్లి, జనవరి21(ఆంధ్రజ్యోతి): భార్యను హత్య చేసిన నిందితుడికి జీవిత ఖైదుతోపాటు రూ.500 జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా పీడీజే కోర్టు న్యాయమూర్తి శశిధర్‌రెడ్డి తీర్పు వెలువరించారు. మోకిల సీఐ వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం.. శంకర్‌పల్లి మండలం మీర్జాగూడ అనుబంధ గ్రామమైన ఇంద్రారెడ్డినగర్ ఫేజ్-2లో నివసించే జల్‌పేట మాణిక్యం తన భార్య యాదమ్మ ఇతరులతో వివాహేతర సంబంధం పెట్టుకుందని 2024 మే 5న అర్ధరాత్రి యాదమ్మ(48) నిద్రించే సమయంలో రాయితో తలపై కొట్టి హత్య చేశాడు. మోకిల పోలీసులు 2024 మే 6న మాణిక్యంపై కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. కేసు పూర్వాపరాలు పరిశీలించిన జిల్లా న్యాయమూర్తి మంగళవారం నిందితుడు మాణిక్యంకు జీవితఖైదుతో పాటు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారని సీఐ తెలిపారు.

ఆర్యవైశ్యులకు అండగా ప్రభుత్వం



శ్రీనివాస్‌ను సన్మానిస్తున్న ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

షాద్‌నగర్ అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆర్యవైశ్యులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం నిలుస్తుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ తెలిపారు. షాద్‌నగర్ ఆర్యవైశ్య సంఘం, మహిళా సంఘం, యువజన సంఘాల కార్యవర్గం సోమవారం రాత్రి స్థానిక కన్యకాపరమేశ్వరి ఆలయంలో ప్రమాణ స్వీకార కార్యక్రమం నిర్వహించారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడిగా మలిపెద్ది శ్రీనివాస్‌గుప్త, ప్రధాన కార్యదర్శిగా గండె శంకర్, కోశాధికారిగా పోల శశిధర్, మహిళా సంఘం అధ్యక్షురాలిగా గబ్బుల శ్రీలత, ప్రధాన కార్యదర్శిగా మలిపెద్ది శ్రీదేవి, కోశాధికారిగా ఆగీరు ఉమ, యువజన సంఘం అధ్యక్షుడిగా దండు నవీన్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది విజయ్‌మోహన్, కోశాధికారిగా గజ్జల ప్రవీణ్‌లు ప్రమాణ స్వీకారం చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే ప్రమాణ స్వీకారం చేసిన వారిని సన్మానించి, అభినందించారు. ప్రజా శ్రేయస్సు కోసం చేసే సమాజిక కార్యక్రమాలలో కూడా భాగస్వామ్యం కావాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఆర్యవైశ్య సంఘాల నాయకులు నాగిళ్ళ గోపాల్‌గుప్త, గండె సురేష్, మలిపెద్ది శంకర్, బెజ్జుగం రమేష్, పలబట్ల బాల్‌రాజ్‌గుప్త, పలబట్ల జగన్‌మోహన్‌రావు, కలకొండ కృష్ణయ్య, సారాపు రమేష్, విజయ్, పెద్ది రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధిలో వెల్జాలను ఆదర్శంగా నిలుపుతా



వివేకానందుడి విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి

తలకొండపల్లి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): వెల్జాల గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి ఆదర్శంగా నిలుపుతామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి తెలిపారు. రైతులకు మెరుగైన సేవలందించేందుకు పీఏసీఎస్ ల విస్తరణలో భాగంగా వెల్జాలలో కొత్తగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. తలకొండపల్లి మండలం వెల్జాలలో మంగళవారం ఎమ్మెల్యే పర్యటించారు. స్వామి వివేకానందుడి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గీతా నర్సింహ, వైస్ చైర్మన్ భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు వెంకట్‌రెడ్డి, అజీం, శ్యామ్‌సుందర్ రెడ్డి, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు భగవాన్ రెడ్డి, కార్యదర్శి రవీందర్ యాదవ్, ఎంపీడీవో శ్రీకాంత్, తహసీల్దార్ నాగార్జున నాయకులు పాల్గొన్నారు.

బోసిపోయిన ప్రభుత్వ కార్యాలయాలు

బషీరాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలోని తహసీల్దార్, ఎంపీడీవో, వ్యవసాయ కార్యాలయాలు మంగళవారం బోసిపోయి కనిపించాయి. మండల స్థాయి అధికారులు తహసీల్దార్ వెంకటేష్, ఎంపీడీవో విజయ్‌కుమార్, వ్యవసాయాధికారి అనిత, సూపరింటెండెంట్ విజయకుమారి సిబ్బంది పలువురు ప్రజాపాలన గ్రామ సభల్లో పాల్గొన్నారు. ఆయా కార్యాలయాల వద్ద వివిధ పనుల కోసం వచ్చే జనాలతో సందడిగా ఉండేది. అధికారులందరూ గ్రామసభలకు వెళ్లడంతో కింది స్థాయి సిబ్బంది ఒకరిద్దరూ మాత్రమే కార్యాలయాల్లో కనిపించారు. వివిధ పనుల నిమిత్తం ఆయా కార్యాలయాలకు వచ్చిన జనం విషయం తెలుసుకుని వెనుదిరిగి వెళ్లారు. దీంతో కార్యాలయ పరిసరాలు రోజంతా జనం లేకుండా నిర్మానుష్యంగా దర్శనమిచ్చాయి.

పులుమద్దిలో మద్యం విక్రయించొద్దు

గ్రామస్తుల వినూత్న ప్రచారం



పులుమద్దిలో ప్రచారం చేస్తున్న గ్రామస్తుడు

వికారాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో, జిల్లాలో మద్యం ఏరులై పారుతే, ఊరు వాడ ఎక్కడ పడితే అక్కడ మద్యం విక్రయాలు జరుగుతుంటే ఆ గ్రామ ప్రజలు మాత్రం మద్యం అమ్మితే ఊరుకునేది లేదని హెచ్చరిస్తున్నారు. వికారాబాద్ మండలం పులుమద్దిలో మద్యం అమ్మకాలు చేయవద్దని ప్రచారం చేయించారు. పది సంవత్సరాలుగా ఈ గ్రామంలో బెల్టుషాపులను నిషేధించారు. గ్రామపెద్దలు, తాజా మాజీ సర్పంచ్ మాధవరెడ్డి సహకారంతో గ్రామస్తులు అందరితో చర్చించి గ్రామంలో బెల్టుషాపులు నిషేధించారు. ఇప్పటి వరకు ఆ పరంపర కొనసాగుతుంది. తాజాగా మరోసారి గ్రామంలో బెల్టుషాపులు నిర్వహించకూడదని గ్రామంలో అక్రమంగా మద్యం అమ్మకాలు చేపడితే రూ.25వేల జరిమానా ఉంటుందని డబ్బు చాటింపు వేయించారు. ఇదిలా ఉంటే ఎన్నికల సమయంలో గ్రామాల్లో బెల్టుషాపులు లేకుండా చేస్తామని నాయకుల హామీని నెరవేర్చి గ్రామాల్లో మద్యం అమ్మకాలు జరపకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.

వైభవంగా సీతారాముల కల్యాణం



కల్యాణ కార్యక్రమంలో నాయకులు

కొత్తూర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తీగాపూర్ గ్రామంలో గల శ్రీ సీతారామచంద్ర పంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో మంగళవారం మండల పూజలో భాగంగా సీతారాముల కల్యాణం కనుల పండువగా నిర్వహించారు. నూతనంగా నిర్మించిన ఆలయం 41 రోజులు పూర్తి చేసుకోవడంతో గ్రామ ప్రజలు మండల పూజ నిర్వహించారు. ప్రతిష్ఠ వైదిక పురోహితులు, ఛండీ ఉపాసకులు బ్రహ్మశ్రీ రేవల్లి రాజుశర్మ ఆధ్వర్యంలో పురోహితులు సీతారామచంద్ర స్వామి కల్యాణాన్ని వైభవంగా జరిపించారు. పలువురు దంపతులు కల్యాణంలో పాల్గొన్నారు. తెల్లవారుజాము నుంచే గణపతిపూజ, మూలమంత్ర హోమాలు, పూర్ణకుంభాబిషేకాలు, మహాస్నపనం, తదితర పూజాది కార్యక్రమాలు నిర్వహించారు. గ్రామానికి చెందిన వేలాది మంది పాల్గొన్నారు. అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో షాద్‌నగర్ బార్ అసోసియేషన్ మాజీ చైర్మన్ బి. జగన్‌మోహన్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ చిర్ర మల్లయ్య, మాజీ ఎంపీపీ మధుసూదన్‌రెడ్డి, మాజీ సర్పంచులు జయప్రద జగన్‌మోహన్‌రెడ్డి, రమాదేవిరమేష్, మెండె నర్సింహ, అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు గొంగళ్ల హరినాథ్‌రెడ్డి, కొత్తూర్ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్‌గౌడ్, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు కృష్ణయాదవ్, కాంగ్రెస్ నాయకులు ఎల్లారం శేఖర్‌రెడ్డి, రవినాయక్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పరిగి ఎమ్మెల్యే కారుకు ప్రమాదం




స్వల్పంగా దెబ్బతిన్న కారు, బైక్

పరిగి, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): పరిగి ఎమ్మెల్యే డాక్టర్ రామ్మోహన్‌రెడ్డి వాహనానికి చిన్నప్రమాదం జరిగింది. ఎమ్మెల్యే పరిగి మండలం గడిసింగాపూర్ గ్రామంలో గ్రామ సభ ముగించుకుని మెయిన్ రోడ్డుపైకి వస్తుండగా ఈ ప్రమాదం జరిగింది. పరిగి మండలం రూప్‌సింగ్‌తండాకు చెందిన నేనావత్ మిట్టు అనే వ్యక్తి పరిగి నుంచి బైక్‌పై వస్తున్నాడు. గడిసింగాపూర్ స్టేజి దగ్గర గ్రామంలో నుంచి ముందు పోలీస్ వాహనం వెనుకాల నుంచి ఎమ్మెల్యే వాహనం రోడ్డుపైకి వస్తున్న క్రమంలో బైక్‌పై ఉన్న మిట్టు పోలీస్ వాహనాన్ని చూసి కంగారు పడి ఎమ్మెల్యే వాహనానికి ముందు భాగాన తగిలించాడు. బైక్‌తోపాటు, కారు కూడా స్వల్పంగా దెబ్బతింది. బైక్‌పై నుంచి కింద పడిన వ్యక్తిని, వాహనంలో ఉన్న ఎమ్మెల్యే రామ్మోహన్‌రెడ్డి స్వయంగా కిందకు దిగి ఆస్పత్రికి తరలించి చికిత్స చేయించి ఇంటికి పంపించారు.

ఘనంగా ఎల్లమ్మ బోనాలు



ఎల్లమ్మ ఆలయంలో నిర్వహించిన పూజల్లో మాజీ ఎమ్మెల్యే రత్నం తదితరులు

చేవెళ్ల, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని కేసారం గ్రామంలో మంగళవారం ఎల్లమ్మ బోనాలు కనుల పండువగా నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు ఉత్సవాలు నిర్వహించగా మహిళలు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ఎల్లమ్మతల్లికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పోతురాజుల విన్యాసం, శివసత్తుల పూనకాలతో ఊరేగింపు కొనసాగించారు. చేవెళ్ల మాజీ ఎమ్మెల్యే కేఎస్ రత్నం, బీజేపీ చేవెళ్ల మండలాధ్యక్షుడు అనంతరెడ్డి, పీసీసీ సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్‌గౌడ్, కేసారం మాజీ సర్పంచ్ రమేశ్‌గౌడ్, నాయకులు హన్మంత్‌రెడ్డి, రఘువరన్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి, సుధాకర్‌రెడ్డి, కుమ్మరి రఘు, మహేందర్, రాజుగౌడ్, నాగరాజుగౌడ్, సుధాకర్‌రెడ్డి, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలు



ప్రశాంత్ రెడ్డి

వికారాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ఆశ, అత్యాశలే సైబర్ నేరగాళ్ల ఆయుధాలని వికారాబాద్ సైబర్ సెక్యూరిటీ బ్యూరో డీఎస్పీ ప్రశాంత్ రెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. విలాసవంతమైన వస్తువులిస్తామని, ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని, విదేశీ యాత్రలకు పంపుతామని రకరకాల మాయమాటలతో ఆఫర్లుపెట్టే సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడొద్దన్నారు. ప్రజల నుంచి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి వారితో మరికొంత మందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ, ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టే కొత్త కొత్త టెక్నిక్‌లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారన్నారు. ఇలాంటి నూతన స్కీంల పట్ల నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందన్నారు. మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం ఆలస్యం చేయకుండా 1930 ట్రోల్ ఫ్రీ నెంబర్‌కు డయల్ చేసి గానీ, పోలీస్ స్టేషన్‌లో గాని ఫిర్యాదు చేయాలన్నారు.

కాంగ్రెస్ సీనియర్ నాయకుడిపై ఆరోపణలు సరికాదు

వికారాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, కాంట్రాక్టర్ చిట్టెపు మల్లారెడ్డిపై లేనిపోని ఆరోపణలు చేయడం సరికాదని మాజీ సర్పంచ్ దేవయ్య, ఉపసర్పంచ్ కృష్ణ అన్నారు. నవాబుపేట మండలంలోని ఎక్‌మామిడి గ్రామంలో మంగళవారం వారు విలేకరులతో మాట్లాడారు. దళిత వాడల్లో రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మించినా కొందరు నిర్మించలేదంటూ వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. కాంట్రాక్టర్ మల్లారెడ్డి గత 20సంవత్సరాలుగా దళిత వాడల అభివృద్ధి కోసం రూ.కోటికి పైగా నిధులు ఖర్చు చేశారని గుర్తుచేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధికార ప్రతినిధి నర్సింహులు, మండల ప్రధాన కార్యదర్శి ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హయాంలోనే అభివృద్ధి



మాట్లాడుతున్న ప్రభాకర్‌రెడ్డి

వికారాబాద్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ నేతృత్వంలో వికారాబాద్‌కు రూ.60కోట్లు మంజూరు చేయించి అభివృద్ధి చేసినట్లు బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి అన్నారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ.. బీఆర్ఎస్ హయాంలోనే వికారాబాద్ జిల్లా కేంద్రంగా ఏర్పాటైనట్లు గుర్తుచేశారు. అదే విధంగా వికారాబాద్ రైల్వే బ్రిడ్జి పనులకు రూ.90కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. ఈ సమావేశంలో కౌన్సిలర్ గోపాల్, నాయకులు మేక చంద్రశేఖర్ రెడ్డి, మంచన్‌పల్లి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ హయాంలోనే గ్రంథాలయాల అభివృద్ధి

షాద్‌నగర్ అర్బన్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): గ్రంథాలయాలు బీఆర్ఎస్(కేసీఆర్) హయాంలోనే అభివృద్ధి చెందాయని గ్రంథాలయ అభివృద్ధి కమిటీ మాజీ చైర్మన్ లక్ష్మీనర్సింహారెడ్డి తెలిపారు. షాద్‌నగర్ బీఆర్ఎస్ క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన మాట్లాడారు. బీఆర్ఎస్ ప్రభుత్వం గ్రంథాలయాలను పట్టించుకోలేదని అసత్య ఆరోపణలు చేయడం తగదన్నారు. మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ సహకారంతో రూ.4కోట్ల వ్యయంతో షాద్‌నగర్ గ్రంథాలయానికి నూతన భవనాన్ని నిర్మించామన్నారు. కొందుర్గులో 671 చదరపు గజాల స్థలాన్ని సేకరించామని తెలిపారు. రూ.10లక్షలతో కేశంపేట గ్రంథాలయ భవన మరమ్మతులు చేశామని చెప్పారు. ఆయనతో పాటు మహేశ్వర్, సుధాకర్, జంగరాజ్, శేఖర్, సలీం, జగన్, తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు



కందుకూరు : పెద్దమ్మ తండాలో నిర్వహించిన సభలో మాట్లాడుతున్న ఆర్డీవో జగదీశ్వర్‌రెడ్డి

- అధికారులు, ప్రజాప్రతినిధులు
- ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలపై గ్రామ సభలు
- లబ్ధిదారుల పేర్ల ప్రదర్శన.. ప్రజాభిప్రాయ సేకరణ



తలకొండపల్లి : వెల్జాల గ్రామసభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

తలకొండపల్లి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రతీ ఒక్కరికి మేలు జరుగుతుందని, అర్హులైన నిరుపేదలందరికీ రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలో, వెల్జాలలో సంక్షేమ పథకాలపై నిర్వహించిన గ్రామ సభల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయా పథకాలకు ఎంపిక చేసిన లబ్ధిదారుల పేర్లను ప్రదర్శించి ప్రజాభిప్రాయాలు తీసుకున్నారు. అర్హత ఉన్నా జాబితాలలో పేర్లు లేని వారి నుంచి ఆయా పథకాలకు దరఖాస్తులను స్వీకరించారు. అర్హత ఉన్న పేదలందరికి ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డులు రాకపోవడం పట్ల పలువురు బీఆర్ఎస్ నాయకులు గ్రామ సభలో అభ్యంతరం తెలిపారు. రాజకీయాలకతీతంగా పథకాలు అందించాల ని ఎమ్మెల్యేను కోరగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల జారీ నిరంతర ప్రక్రియ తెలిపారు. ఆమనగల్లు ఏఎంసీ చైర్‌పర్సన్ గీతానర్సింహ, వైస్‌చైర్మన్ భాస్కర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ కేశవరెడ్డి, డైరెక్టర్లు అంజయ్య, అజీం, వెంక టేరెడ్డి, తహసీల్దార్



నందిగామ : దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే శంకర్

నాగార్జున, ఎంపీడీవో శ్రీకాంత్, ఇత ర అధికారులు, నాయకులు తదితరులున్నారు.

ఆమనగల్లు : మున్సిపాలిటీ పరిధిలోని 6 వార్డుల్లో వార్డు సభలు కమిషనర్ వసంత పర్యవేక్షణలో ప్రశాంతంగా జరిగాయి. మున్సిపల్ చైర్మన్ రాంపాల్ నాయక్, వైస్ చైర్మన్ దుర్గయ్య, కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు. ఆమనగల్లు మండలం కోనాపూర్, ఆకుతోటపల్లి, చింతలపల్లి, కొత్తకుంట తండా, చెన్నంపల్లిలో నిర్వహించిన సభల్లో తహసీల్దార్ లలిత, ఎంపీడీవో కుసుమ మాధురి, ఏవో శ్రీనివాస్ గౌడ్, ఎస్ఐ వెంకటేశ్‌లు పాల్గొన్నారు.

కడ్తాల్ : నివాస స్థలాలు ఉన్న వారికే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తే తమ పరిస్థితి ఏమిటని మండల పరిధిలోని అన్మాస్‌పల్లిలో నిర్వహించిన సభలో పలువురు పేదలు ఆవేదన వ్యక్తం చేశారు. స్థలాలు ఇచ్చి ఇందిరమ్మ ఇళ్లు తమకు మంజూరు చేయాలని అధికారులను కోరారు. కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లి, నార్లకుంట తండా, బాలాజీ నగర్, గడ్డమీది తండా, గోవిందాయిపల్లి, చల్లంపల్లి, కొండ్రిగానిబోడు తండాలలో సభలు నిర్వహించారు. పలు చోట్ల ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు మంజూరు కాని వారు తమకు ఎందుకు కాలేదని అధికారులను ప్రశ్నించగా.. రానివారు దరఖాస్తు చేసుకుంటే ప్రభుత్వానికి నివేదిస్తామని తెలిపి దరఖాస్తులు స్వీకరించారు. స్పెషలాఫీసర్ రామేశ్వరిదేవి, ఏడీఏ ఆదిలక్ష్మి, తహసీల్దార్ ముంతాజ్, ఎంపీడీవో సుజాత, ఏవో శ్రీలత, వివిధ శాఖల అధికారులున్నారు.

ఆదిభట్ల/ఇబ్రహీంపట్నం : పథకాలతో అర్హులందరికీ లబ్ధి చేకూరుతుందని, సాగుకు యోగ్యమైన ప్రతీ గుంటకు రైతు భరోసా వర్తిస్తుందని ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. ఇబ్రహీంపట్నం మండల పరిధిలో చర్లపటేల్‌గూడ, కప్పాడు, తుర్కగూడ, ఉప్పరిగూడ, దండుమైలారం, ముకునూర్, ఆదిభట్ల మున్సిపాలిటీలోని 1,5,6,7,8,9,10,14, వార్డుల్లో సభలు నిర్వహించారు. ఆదిభట్ల మున్సిపాలిటీలో ఆర్డీవో అనంతరెడ్డి అధ్యక్షతన జరిగిన సభలో ఆయన పాల్గొన్నారు. కార్యక్రమాల్లో ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మన్ నిరంజన్‌రెడ్డి ఏఎంసీ చెర్మన్ గురునాథ్‌రెడ్డి, శేరిగూడ పీఏసీఎస్ చైర్మన్ పాండురంగారెడ్డి, ఎంపీడీవో వెంకటమ్మ, ఏడీఏ సు జాత, కమిషనర్ బాలకృష్ణ, ప్రత్యేకాధికారులు పాల్గొన్నారు.

కందుకూరు : అర్హులందరూ సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీవో కె.జగదీశ్వర్‌రెడ్డి కోరారు. పులిమామిడి, పెద్దమ్మతండా, దావుత్‌గూడ తండాల్లో నిర్వహించిన సభల్లో ఆయన పాల్గొన్నారు. 13గ్రామ పంచాయతీల్లో సభలు నిర్వహించారు. ఎండీవో సరిత, తహసీల్దార్ గోపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ జగన్‌మోహన్‌రెడ్డి, గ్రామాల ఇన్‌చార్జిలు అధికారులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

శంకర్‌పల్లి : ప్రభుత్వం అర్హులందరికీ రేషన్ కార్డులను అందజేస్తుందని చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య తెలిపారు. శంకర్‌పల్లి మున్సిపల్‌లోని భవానీ నగర్‌లో జరిగిన గ్రామసభలో ఆయన మాట్లాడుతూ ప్రజలకిచ్చిన ప్రతీ హామీని నెరవేర్చేందుకు ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. రేషన్‌కార్డుల జా రీ నిరంతర ప్రక్రియ అని, కార్డులు రా లేదని నిరాశ చెందవద్దన్నారు. శంకర్‌పల్లి చైర్‌పర్సన్ విజయలక్ష్మి, కమిషనర్ శ్రీనివా స్, తహసీల్దార్ సురేందర్, ఎంపీడీవో వెంకయ్యగౌడ్, ఎంపీవో గిరిరాజ్, డీటీ బాలకృష్ణారెడ్డి, ఏవో చైతన్య, ఆర్ఐ తేజ, నాయకులు చంద్రమౌళి, సురేందర్‌రెడ్డి ఉన్నారు.

చౌదరిగూడ : ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న అభివృద్ధి పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందరికీ అందుతాయని జిల్లేడ్ చౌదరిగూడ ఎంపీడీవో ప్రవీణకుమార్ అన్నారు. కొందుర్గు, జిల్లేడ్ చౌదరిగూడ మండలాల పరిధిలోని గ్రామాల్లోని నిర్వహించిన సభల్లో ప్రత్యేకాధికారులు, తదితరులు పాల్గొన్నారు. తహసీల్దార్లు రమేష్‌కుమార్, జగదీశ్వర్, ఎంపీడీవో లక్ష్మీ అనురాధ, ఎంపీవోలు లాలయ్య, హన్మంత్ రెడ్డి, ఏవోలు సురేష్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, జిల్లేడ్ చౌదరిగూడ మండలాధ్యక్షుడు రాజు, కొందుర్గు మండలాధ్యక్షుడు కృష్ణారెడ్డి, పురుషోత్తంరెడ్డి, అధికారులు పాల్గొన్నారు.

షాబాద్ : కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతాయని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. మద్దూర్, సోలిపేట్ గ్రామసభల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎంపీడీవో అపర్ణ, గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్, మాజీ సర్పంచులు నరేందర్‌రెడ్డి జనార్దన్‌రెడ్డి, ఖాజామియాపటేల్, పీఏసీఎస్ మాజీ డైరెక్టర్ రాంరెడ్డి, నాయకులున్నారు. సర్దార్ నగర్ మార్కెట్‌కమిటీ చైర్మన్ పీసరి సురేందర్‌రెడ్డి పోతుగల్ సభలో పాల్గొన్నారు.

శంషాబాద్ : మున్సిపాలిటీలోని వార్డుల్లో సభలు నిర్వహించారు. 17వ వార్డులో కౌన్సిలర్ మేకల వెంకటేష్ పాల్గొన్నారు. రేషన్ కార్డులతో పాటు ఇల్లు లేనివారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన అన్నారు.

మహేశ్వరం : సంక్షేమ పథకాల దరఖాస్తుల స్వీకరణ సజావుగా సాగుతోందని తహసీల్దార్ సైదులు అన్నారు. వివిధ గ్రామాలతో పాటు తుక్కుగూడ మున్సిపాలిటీలో గ్రామ సభలు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించామన్నారు. ఎక్కువగా ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డుల కొరకు దరఖాస్తులు వస్తున్నాయన్నారు. ఎంపీడీవో శైలజారెడ్డి, తుక్కుగూడ కమిషనర్ వాణితో పాటు వివిధ శాఖల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

షాద్‌నగర్ రూరల్ : ప్రభుత్వ పథకాలకు అర్హులైన ప్రతీఒక్కరు దరఖాస్తు చేసుకోవాలని తహసీల్దార్ పార్థసారథి తెలిపారు. ఫరూఖ్‌నగర్ మండలం మొగిలిగిద్దలో నిర్వహించిన సభలో పాల్గొన్నారు. ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్ తదితరులున్నారు.

నందిగామ : టీఆర్ఎస్ ప్రభుత్వంలో వారి పార్టీ కండువా వేసుకున్న వారికే ప్రభుత్వ పథకాలు ఇచ్చారని ఎమ్మెల్యే శంకర్ ఆరోపించారు. మండల కేంద్రంలో నిర్వహించిన సభలో అధికారులు, స్థానిక నాయకులతో కలసి దరఖాస్తులు స్వీకరించారు. వ్యవసాయశాఖ ఏడీ రాజరత్నం, తహసీల్దార్ రాజేశ్వర్, ఎంపీడీవో సుమతి నాయకులున్నారు.

కొత్తూర్ : బీఆర్ఎస్ హయాంలో ఆ పార్టీ కండువాలు వేసుకున్న వారికే ప్రభుత్వ పథకాలు దక్కాయని ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆరోపించారు. మున్సిపాలిటీలోని 1వ వార్డు కుమ్మరిగూడలో నిర్వహించిన వార్డుసభకు ఆయన ముఖ్యఅతిగా హాజరయ్యారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ కండువాలు వేసుకుని జై కొట్టిన వారికే ప్రభుత్వ పథకాలు కట్టబెట్టారని, అర్హులైన నిరుపేదలను విస్మరించారని అన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని, అధైర్య పడొద్దన్నారు. కుమ్మరిగూడను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచేందుకు ప్రత్యేకంగా నిధులు మంజూరు చేస్తామన్నారు. జిల్లా వ్యవసాయాధికారి నర్సింహారావు, ఏడీఏ రాజారత్నం, కమిషనర్ బాలాజీ, కౌన్సిలర్ మాధవిగోపాల్‌గౌడ్, కాంగ్రెస్ మున్సిపల్ అధ్యక్షుడు జె.సుదర్శన్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. పెంజర్ల, గూ డూర్, మల్లాపూర్‌తండా, వైఎం తండాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. కార్యక్రమాల్లో తహసీల్దార్ రవీందర్‌రెడ్డి, ఎంపీడీవో అరుంధతి, ఆర్ఐ రాంబాబు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

కేశంపేట : ప్రభుత్వ నిబంధనలకు లోబడే ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు అర్హులను ఎంపిక చేయడం జరిగిందని తహసీల్దార్ ఆజంఅలీ అన్నారు. మండలలోని పలు గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా కొత్తపేటలో తహసీల్దార్ అజాంఅలీ, కేశంపేటలో ఎంపీడీవో రవిచంద్రకుమార్‌రెడ్డిలతో ప్రత్యేకాధికారులు సభలు నిర్వహించారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేర్లు చదివి వినిపించిన త ర్వాత కొందరు పేర్లు లేవని పెదవి విరిచారు.



ఆదిభట్ల : వార్డు సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రంగారెడ్డి



శంకర్‌పల్లి : మాట్లాడుతున్న ఎమ్మెల్యే యాదయ్య

తొలిరోజు ప్రశాంతం

(5వ పేజీ తరువాయి)

నిర్వహించిన గ్రామ సభకు కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి హాజరు కాగా నందిగామ మండల కేంద్రంలో నిర్వహించిన గ్రామ సభలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ హాజరయ్యారు. మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి తన నియోజకవర్గంలో గ్రామ సభలకు హాజరు కాలేదు.

మల్కీజ్‌గూడలో గందరగోళం

యాచారం: మండలంలోని నందివనపర్తి, మంతన్‌గౌరెల్లి, అ య్యవారిగూడ, మల్కీజ్‌గూడ, కేస్లీతండా, నజ్దిక్‌సింగారం గ్రామాల్లో లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియలపై అధికారులు గ్రామసభలు నిర్వహించారు. పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా పథకాల కోసం ప్రజలు అధికారులకు వినతిపత్రాలు అందించారు. మల్కీజ్‌గూడలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు కనీసం 20 రోజులు ఉపాధి పనులు చేసి ఉండాలని, సెంటు భూమి ఉండరాదని అధికారులు చెబుతుండగా బీఆర్ఎస్ కార్యకర్తలు అధికారులతో వాగ్వివాదానికి దిగారు. కాంగ్రెస్‌కు అనుకూలంగా ఉన్న వారికే పథకాలా అని నిలదీయడంతో కాంగ్రెస్ కార్యకర్తలు కల్పించుకొన్నారు. ఇరువర్గాల మధ్య వాగ్వా దం జరిగింది. అధికారులు కల్పించుకొని స ముదాయించడంతో గొడవ సద్దుమణిగింది.

ప్రజలు ఆందోళన చెందొద్దు

చేవెళ్ల: ప్రజలు ఆందోళన చెందొద్దని, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని జిల్లా పంచాయతీ అధికారి (డీపీవో) సురేష్‌మోహన్ తెలిపారు. ప్రజాపాలన గ్రామసభలో భాగంగా చేవెళ్ల పంచాయతీలో నిర్వహించిన సమావేశానికి హాజరై మాట్లాడారు. అన్నివర్గాల ప్రజలకు పథకాలు అందించాలన్న లక్ష్యంతో సభలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజలు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి పథకాలను అందిస్తారని చెప్పారు. చేవెళ్ల మండలంలోని ఆయా గ్రామాల్లో అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. ఎంపీడీవో హిమబిందు, తహసీల్దార్ కృష్ణయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు వసంతం, కార్యదర్శి రాఘవేందర్, తదితరులు ఉన్నారు.

అర్హులకు వర్తించేలా చర్యలు

మంచాల: అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేట్లు చర్యలు తీసుకుంటామని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి శ్రీలత అన్నారు. మంచాల మండల పరిధిలోని లింగంపల్లిలో సోమవారం ప్రజాపాలన గ్రామసభ నిర్వహించారు. రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రేషన్ కార్డులకు సంబంధించి పది రోజులుగా నిర్వహించిన సర్వే వివరాలను గ్రామ సభలో వెల్లడించారు. ఎంపీడీవో బాలశంకర్, తహసీల్దార్ ప్రసాద్‌రావు, పీఏసీఎస్ చైర్మన్ వెదిరె హన్మంత్‌రెడ్డి, డైరెక్టర్లు వెంకటేష్‌యాదవ్, రాంరెడ్డి, మాజీ ఎంపీటీసీ నరేందర్ రెడ్డి, ఏపీవో వీరాంజనేయులు, ఏపీఎం శోభ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి



షాద్‌నగర్ అర్బన్ : మాట్లాడుతున్న సీఐ చంద్రశేఖర్

షాద్‌నగర్ అర్బన్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): వాహన చోదకులు ప్రాణాలతో చెలగాటమాడకుండా విధిగా పాటించాలని షాద్‌నగర్ ట్రాఫిక్ సీఐ చంద్రశేఖర్ కోరారు. షాద్‌నగర్ ఎంవీఐ వాసు ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రక్తదాన, కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. చంద్రశేఖర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలను ప్రతీ వాహనదారుడు పాటిస్తే సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకుంటారని అభిప్రాయపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా, నిర్లక్ష్యంగా వాహనాలు నడిపి ప్రాణాలను కోల్పోవడం, బలికొనడం చేయవద్దని కోరారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో గతేడాది హెల్మెట్ ధరించకపోవడం వల్ల 800మంది మృత్యువాత పడ్డారని సీఐ తెలిపారు. యువసత్తా యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్ష్మణ్‌కుమార్, ఏఎంవీఐ మహమ్మద్ ఫర్హాన్ హనీఫ్ తదితరులు పాల్గొన్నారు.

ట్రాఫిక్ రూల్స్ పాటించాలి

చేవెళ్ల, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): ప్రతీ వాహనదారుడు ట్రాఫిక్ రూల్స్ పాటించాలని చేవెళ్ల ట్రాఫిక్ సీఐ వెంకటేశం తెలిపారు. మండల పరిధిలోని దామరిగిద్దలో ప్రజలకు, వాహనదారులకు ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కార్యక్రమం, ర్యాలీ నిర్వహించారు. బైక్‌లు నడిపేవారు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని సూచించారు. మార్నింగ్‌వాక్ చేసేవారు జాతీయ రహదారులు ఉపయోగించరాదన్నారు. రూల్స్‌ను ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. ఎస్సై అశోక్. ఎఎస్సై శ్రీనివాస్, పోలీస్‌లు తదితరులు పాల్గొన్నారు.



చేవెళ్ల : ర్యాలీలో సీఐ వెంకటేశం తదితరులు

పుల్లెల గోపిచంద్‌ను కలిసిన టీఎస్ఎస్‌వో అధ్యక్షుడు లక్ష్మీనివాస్



తలకొండపల్లి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని లింగరావుపల్లికి చెందిన టీఎస్ఎస్‌వో రాష్ట్ర అధ్యక్షుడు మీసాల లక్ష్మీనివాస్ మంగళవారం భారత బాడ్మింటన్ క్రీడాకారుడు, జాతీయ కోచ్ పుల్లెల గోపిచంద్‌ను మర్యాద పూర్వకంగా కలిశారు. హైదరాబాద్ లోని ఆయన నివాసంలో కలిసి పూలమాలలు, శాలువాలతో సత్కరించి అభినందించారు. గ్రామీణ క్రీడాకారులకు బ్యాండ్మింటన్ శిక్షణ ఇచ్చి అంతర్జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు ప్రత్యేక శిబిరాలను ఏర్పాటు చేయాలని గోపిచంద్‌ను కోరినట్లు ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు రఘు ముదిరాజ్, సంపత్ తదితరులు ఉన్నారు.

ఆలయం అభివృద్ధికి విరాళం



విరాళం అందిస్తున్న ప్రతాప్‌రెడ్డి

చేవెళ్ల, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ఆలయం అభివృద్ధిలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని ముడిమ్యాల్ పీఏసీఎస్ చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తెలిపారు. పామెన గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి ఆయన లక్షా వేయి రూపాయల చెక్కును మంగళవారం నిర్వాహకులకు అందించారు. మాజీ సర్పంచ్ డి. గోపాల్‌రెడ్డి, నాయకులు ఎర్ర గోపాల్, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

యాచారంలో డ్రోన్ల కలకలం

యాచారం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో సోమ, మంగళవారం రాత్రి 9 గంటల నుంచి రాత్రి 11 గంటల వరకు 10 డ్రోన్‌లు తిరిగాయి. ఒక్కసారిగా డ్రోన్‌లు తిరగడంతో యాచారంలో కలకలరేగింది. డ్రోన్లను ఎవరు ఆపరేట్ చేస్తున్నారో తెలియక జనం కంగారు పడ్డారు. రాత్రివేళ డ్రోన్లు తిరిగితే నేలపై ఏం కనిపిస్తుందని పలువురు చర్చించుకున్నారు. అయితే, గతంలో కుర్మిద్ద, మేడిపల్లి తదితర గ్రామా ల్లో డ్రోన్లు తిరిగాయి. ఈ విషయమై యాచా రం సీఐ నర్సింహరావును వివరణ కోరగా విచారణ చేస్తామని తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

యాచారం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): తక్కళ్లపల్లిలోని 33/11 కేవీ సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా తక్కళ్లపల్లి, తక్కళ్లపల్లితండా, కొత్తపల్లి, కొత్తపల్లితండా, తమ్మలోనిగూడ, కిషన్‌పల్లి గ్రామాల తో పాటు వ్యవసాయ బోరు బావులకు, కోళ్లఫాంలకు కరెంటు సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. మంతన్‌గౌరెల్లి సబ్‌స్టేషన్‌లో మరమ్మతుల కారణంగా మాల్, మంతన్‌గౌడ్, మంతన్‌గౌరెల్లి, నల్లవెల్లి, నల్లవెల్లితండా గ్రామాల్లో ఉదయం 10నుంచి మధ్యాహ్నం 3గంటల సరఫరా ఉండదన్నారు.

వివేకానంద యూత్ అవార్డుకు మహేశ్ ఎంపిక




కడ్తాల్, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): స్వామి వివేకానంద యూత్-2025 అవార్డుకు బీజేపీ కడ్తాల మండలాధ్యక్షుడు, మాజీ వార్డు సభ్యుడు దోనాదుల మహేశ్ ఎంపికయ్యారు. తెలంగాణ సిటిజన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో ప్రతీఏటా రాష్ట్రంలో వివిధ రంగాల్లో సేవలందించిన వారికి అవార్డులు ప్రదానం చేస్తారు. ఈ ఏడాది మహేశ్‌ను అవార్డుకు ఎంపిక చేసినట్లు సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ రాజ్‌నారాయణ్ ముదిరాజ్ తెలిపారు. ఈమేరకు మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాగా, తాను నిర్వ హించిన రక్తదాన, ఉచిత వైద్య శిబిరాలు, వృద్ధులకు దుప్పట్ల పంపిణీ, పేదలకు అన్నదానం, ప్రజా చైతన్య కార్యక్రమాలకు గుర్తింపుగా అవార్డుకు ఎంపికచేయడం పట్ల మహేశ్ సంతోషం వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టాలి

ఆమనగల్లు, జనవరి 21 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టాలని బీజేపీ మున్సిపాలిటీ అధ్యక్షుడు కర్నాటి విక్రమ్‌రెడ్డి, బీజేపీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నియోజకవర్గ కౌన్సిల్‌మెంబర్ చెక్కాల లక్ష్మణ్, నియోజకవర్గ కో-కన్వీనర్ గోరటి నర్సింహలు బీజేపీ శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల్లో గెలుపే లక్ష్యంగా ముందుకు సాగాలని కోరారు. ఆమనగల్లు పట్టణంలో మంగళవారం బీజేపీ మున్సిపల్ నూతన అధ్యక్షుడిగా నియమితులైన విక్రమ్‌రెడ్డి, చెక్కాల లక్ష్మణ్, బూత్ కమిటీ అధ్యక్షులకు అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. బూత్ కమిటీ అధ్యక్షులను మున్సిపాలిటీ అధ్యక్షుడు విక్రమ్ రెడ్డి సత్కరించి అభినందించారు. లక్ష్మణ్, విక్రమ్‌రెడ్డి లను బీజేపీ మున్సిపాలిటీ, మండల నాయకులు సన్మానించారు. నాయకులు రవిరాథోడ్, ప్రవీణ్ రెడ్డి, సాయిబాబా, అశోక్, శ్రీను, కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు.

చదువుకు పేదరికం అడ్డుకాదు



శైలజకు చెక్కు ఇస్తున్న సభ్యులు

తలకొండపల్లి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): చదువుకు పేదరికం అడ్డు కాదని ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ఆంజనేయులు గౌడ్, బుచ్చిబాబులు అన్నారు. జంగారెడ్డిపల్లికి చెందిన శైలజ ఇంటర్ ఫస్టియర్ చదువుతోంది. వారిది పేద కుటుంబం కావడంతో మాజీ ఎంపీపీ నిర్మలశ్రీశైలం గౌడ్, స్థానిక నాయకుడు మల్లేశ్‌లు తలకొండపల్లి మాజీ జడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ దృష్టికి తీసుకుపోయారు. దాంతో వెంకటేశ్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ద్వారా శైలజ చదువుకు రూ.25 వేలు సమకూర్చారు. మంగళవారం హైదాబాద్‌లోని ఉప్పల వెంకటేశ్ కార్యాలయంలో ట్రస్ట్ సభ్యులు చెక్కు అందజేశారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి, జనవరి 21(ఆంధ్రజ్యోతి): దేవుని పడకల్‌కు చెందిన పులిజాల కిష్టమ్మ అనారోగ్యంతో మృతిచెందింది. మంగళవారం మృతదేహాన్ని మాజీ సర్పంచ్ శ్రీశైలం, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు శ్రీనివాస్‌రెడ్డిలు సందర్శించి నివాళులర్పించారు. బాధిత కుటుంబానికి రూ.10 వేలు ఆర్థికసాయం అందజేశారు.

క్రైం కార్నర్

అనుమానాస్పద స్థితిలో వ్యక్తి మృతి

- కుటుంబ సభ్యుల ఫిర్యాదుతో శవపరీక్ష

యాచారం, జనవరి 21(ఆంధ్రజ్యోతి): యాచారం పోలీస్ స్టేషన్ పరిధిలోని చిన్నతూండ్లకు చెందిన ఓ వ్యక్తి అనుమానాస్పద స్థితిలో సోమవారం సాయంత్రం హైదరాబాద్‌లో మరణించాడు. శవాన్ని రాత్రివేళ గ్రామానికి తరలించారు. అయితే, అతడి మరణంపై అనుమానం ఉండటంతో సోదరులు పోలీసులకు ఫిర్యాదు చేయగా.. క్లూస్‌టీం శవాన్ని పరీక్షించారు. మండల పరిధిలోని చిన్నతూండ్ల గ్రామానికి చెందిన కాసోజు రామాచారి(40) ఉమారాణి(36) దంపతులు. వీరికి ఓ పాప, బాబు ఉన్నారు. అతడు నగరంలో ఉంటూ బైక్‌మెకానిక్‌గా పని చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నాడు. ఇటీవల రామాచారి తట్టు వ్యాధితో పాటు పసరికల వ్యాధితో బాధపడినట్లు మృతుడి కుటుంబీకులు చెప్పారు. మృతుడి చెంపలపై, గొంతుపై గాయాలుండడంతో అతడి మరణంపై అన్న బాలరాజు, తమ్ముడు శ్రీనివాస్‌లు పోలీసులకు ఫిర్యాదు చేశారు. రాచకొండ సీపీకి చెందిన క్లూస్‌టీం అధికారి నీలిమా ఆధ్వర్యంలో శవాన్ని నిషితంగా పరిశీలించారు. అనంతరం ఇబ్రహీంపట్నంలో శవపరీక్ష చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు చెప్పారు. శవపరీక్షలో వాస్తవాలు తెలుస్తాయని వారు వెల్లడించారు.

రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం

కొత్తూర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని తిమ్మాపూర్ సమీపంలో రైలుకింద పడి గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందాడని రైల్వే హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్ తెలిపారు. కాగా, మృతుడు 35నుంచి 40సంవత్సరాల వయస్సు కలిగి ఉన్నాడని, తిమ్మాపూర్ రైల్వే స్టేషన్ మాస్టర్ రహమత్ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు హెడ్‌కానిస్టేబుల్ తెలిపారు. పూర్తి వివరాలకు 9441407039/9848090426 నెంబర్లకు సంప్రదించాలని ఆయన కోరారు.

కారును ఢీకొన్న ట్రావెల్స్ బస్సు

- తప్పిన పెను ప్రమాదం.. కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలు

శంషాబాద్ రూరల్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): కారును ట్రావెల్స్ బస్సు ఢీకొన్న ఘటనలో కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి. మంగళవారం శంషాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఈ సంఘటన చోటు చేసుకుంది. సీఐ నరేందర్‌రెడ్డి కథనం మేరకు గచ్చిబౌలికి చెందిన అనిల్‌రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి కారులో మంగళవారం ఉదయం శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. కుటుంబ సభ్యులను ఎయిర్‌పోర్టులో దింపిన అనంతరం డ్రైవర్ అభిషేక్ తిరిగి ఇంటికి వెళ్తుండగా తొండుపల్లి టోల్‌గేట్ వద్దకు వెళ్లగానే వెనకల నుంచి జీఎంఆర్ ట్రావెల్స్ బస్సు కారును బలంగా ఢీకొంది. దాంతో కారు నుజ్జునుజ్జయింది. డ్రైవర్ అభిషేక్‌కు తీవ్ర గాయాలయ్యాయి. బస్సులోని ప్రయాణికులు ఒక్కసారి భయందోళనకు గురై ఎమర్జెన్సీ అద్దాలు పగులగొట్టి కిందికి దూకారు. అక్కడున్న వాహనదారులు పోలీసులకు సమాచారం అందించారు. డ్రైవర్‌ను శంషాబాద్‌లోని ప్రయివేట్ ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ పరిస్థితి మిషమంగా ఉందని డాక్టర్లు తెలిపారు. రెండు వాహనాలు రోడ్డుపైనే ఉండడంతో భారీగా ట్రాఫిక్ జామయింది. ట్రాఫిక్ పోలీసులు ఆ వాహనాలను పక్కకు తొలగించారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. కాగా, ట్రావెల్స్ బస్సు డ్రైవర్ పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. త్వరలో అతడిని అరెస్టు చేస్తామని సీఐ తెలిపారు.

అదుపుతప్పిన ఆటో.. ఇద్దరికి తీవ్ర గాయాలు

షాబాద్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): ఆటో అదుపుతప్పడంతో ఇద్దరికి తీవ్రగాయాలు, ముగ్గురికి స్వల్పగాయాలైన ఘటన షాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని మంగళవారం చోటుచేసుకుంది. ఇన్‌స్పెక్టర్ కాంతారెడ్డి కథనం మేరకు.. సర్దార్‌నగర్ నుంచి షాబాద్‌కు వస్తున్న ఆటోలో ఆరుగురు ప్రయాణికులు ఉన్నారు. షాబాద్ సమీపంలో ఈట్ అండ్ పే హోటల్ సమీపంలో ఆటో అదుపుతప్పి పడిపోయింది. దాంతో కుమ్మరిగూడకు చెందిన కుమ్మరి ఎల్లయ్య, కొమరబండకు చెందిన గంధం రాములుకు తీవ్రగాయాలు కాగా.. ఎల్లయ్య భార్య పద్మమ్మ, చర్లగూడకు చెందిన మల్కాపురం సాయిలమ్మ అదే గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ దారంపల్లి రాములు, ముద్దెంగూడకు చెందిన రాములుకు స్వల్పగాయాలయ్యాయి. స్థానికులు వెంటనే క్షతగాత్రులను అంబులెన్స్‌లో షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

ఎమ్మెల్యేపై లేనిపోని ఆరోపణలు చేస్తే ఖబడ్దార్

కొత్తూర్, జనవరి 21(ఆంధ్రజ్యోతి): షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నాయకులు ఆయనపై లేనిపోని ఆరోపణలు చేస్తున్నారని, ఖబడ్దార్ అంటూ స్థానిక కాంగ్రెస్ సీనియర్ నాయకులు, జేపీ దర్గా అభివృద్ధి అడ్వైజరీ కమిటీ సభ్యుడు మహ్మద్ కాలేద్, మహ్మద్ నసీర్, సయ్యద్ హబీబ్, మాజీ ఉపసర్పంచ్ శంకర్‌నాయక్‌లు హెచ్చరించారు. మండ ల పరిధిలోని జేపీ దర్గా ఆవరణలో మంగళవారం విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. దర్గా ఉర్సుకు వచ్చిన రాష్ట్ర, స్థానిక బీఆర్ఎస్ నాయకులు ఎమ్మెల్యే శంకర్‌పై లేనిపోని ఆరోపణలు చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. 10 సంవత్సరాలు రాష్ట్రాన్ని పరిపాలించిన బీఆర్ఎస్ ప్రభుత్వం జేపీ దర్గాను ఏం అభివృద్ధి చేశారో బహిరంగంగా చెప్పాలన్నారు. 50ఎకరాల్లో రూ.50కోట్లతో దర్గాను మాస్టర్‌ప్లాన్‌తో అభివృద్ధి చేస్తామని ప్రగల్భాలు పలికిన బీఆర్ఎస్ నాయకులు కేవలం శంకుస్థాపనకే పరిమితమైనారని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత దర్గా అభివృద్ధికి నడుం బిగించిందని, బస్టాండ్, బైపాస్ రోడ్డు, మంచినీటి సౌకర్యం కోసం నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. దర్గా అభివృద్ధికి కలిసి రావాలే తప్పా, లేనిపోని ఆరోపణలు చేయడం మానుకోవాలని హితవు పలికారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు ఖాజా, మహమ్మద్, సంధాని, మహమ్మదుల్లా, జిలాని, రఫిక్, వాజిద్, ఖాదర్, పాషా, అలీమ్ తదితరులు పాల్గొన్నారు.

'అండర్-16 క్రికెట్'లో విద్యార్థుల ప్రతిభ

చేవెళ్ల, జనవరి 21(ఆంధ్రజ్యోతి): దుబాయిలో జరిగిన అండర్-16 క్రికెట్ పోటీల్లో షాబాద్ మండల పరిధిలోని టైమ్ ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చాటారు. షాబాద్ మండలం నాగరగూడకు చెందిన జోగు సాయి అక్షిత్(9వ తరగతి), జోగు సాయి చిరత్(8వ తరగతి)లు అండర్ 16-క్రికెట్‌లో సత్తాచాటారు. ఇటీవల దుబాయిలో జరిగిన టోర్నీలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘనిస్తాన్ జట్లతో జరిగిన మ్యాచుల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి విజయం సాధించారు. విద్యార్థులకు మంగళవారం శంషాబాద్ విమానాశ్రయంలో తాళ్లపల్లి మాజీ ఎంపీటీసీ జోగు వెంకటయ్య, ఆయకు కుమారుడు డాక్టర్ జోగు అశోక్ తోపాటు పలువురు నాయకులు, కుటుంబ సభ్యులు ఘన స్వాగతం పలికి అభినందించారు. క్రీడల్లో మరింత రాణించేందుకు ప్రోత్సాహం అందిస్తామని విద్యార్థుల తండ్రి డాక్టర్ అశోక్ తెలిపారు.

సాగుకు యోగ్యం కాని భూములు 4,918 ఎకరాలు

యాచారం, జనవరి 21 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని వివిధ గ్రామాల్లో భూములను రెవెన్యూ, వ్యవసాయ శాఖల అధికారులు నాలుగు రోజుల పాటు సర్వే చేశారు. మంగళవారం సాయంత్రానికి 4918 ఎకరాల భూములు సాగుకు యోగ్యం కానివిగా గుర్తించామని మండల వ్యవసాయాధికారి రవినాథ్ తెలిపారు. ఆన్‌లైన్‌లో భూ సర్వే నెంబర్ల ఆధారంగా గ్రామాల్లో పర్యటించి గుర్తించినట్లు చెప్పారు.